నవతెలంగాణ
ఆదిలాబాద్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

షీ టీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జైపూర్

ఆపద సమయంలో మహిళలకు రక్షణ కల్పించడం కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని షీ టీం జిల్లా ఎస్సై హైమ తెలిపారు. శనివారం టేకుమట్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మహిళలు, పిల్లల భద్రత, చట్టాలు, ఆహారం, ఆరోగ్యం తదితర విషయాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ ఇలాంటి విషయాలపై విద్యార్థులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్యం, ఆహారం మన చేతుల్లో ఉన్నప్పటికీ విపత్కర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను తెలియజేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



అయోమయానికి గురికావద్దు : డీఎస్ఓ

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్



కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేస్తున్న లబ్దిదారులు ఎలాంటి అయోమయానికి గురికాకూడదని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వాజిద్‌అలీ అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రేషన్‌కార్డు కోసం ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయని వారు మాత్రమే మీసేవలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇది వరకు ప్రజాపాలన, ప్రజావాణి తదితర చోట్ల దరఖాస్తులు అందజేసిన వారు మళ్లీ దరఖాస్తులు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తులు అందించిన వారి వివరాలను తహసీల్దార్ కార్యాలయాల్లో నమోదు చేస్తున్నారని అర్హులైన అందరికీ కార్డులు అందజేస్తారని తెలిపారు. లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురికాకూడదని..దళారులను నమ్మి మోసపోకూడదని పేర్కొన్నారు. రేషన్‌కార్డుల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని వివరించారు.

కాంగ్రెస్‌కు సవాల్..!

- సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవడంపై ప్రధాన దృష్టి
- ప్రజాప్రతినిధులు, కీలక నాయకుల ముమ్మర ప్రచారం
- పట్టభద్రులు, పార్టీ శ్రేణులతో సభలు..సమావేశాలు
- రేపు నిర్మల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి రాక
- ఉమ్మడి జిల్లాలో ఊపందుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారం

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్‌కు సవాల్‌గా మారుతోంది. రాష్ట్రంలో అధికార పార్టీ కావడంతో ఈ స్థానాన్ని చేజిక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. గత ఎన్నికల్లో ఈ స్థానంలో విజయం సాధించిన కాంగ్రెస్..తాజా ఎన్నికల్లోనూ ఈ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలుపే లక్ష్యంగా శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే మంత్రి సీతక్క పలు ప్రాంతాల్లో పర్యటించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయగా.. పట్టభద్రులతోనూ సమావేశం కావడం..ఇతర జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు సైతం ఇక్కడ మకాం వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ ఎన్నిక ప్రచారం కోసం సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి రానున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. మరోపక్క బీజేపీ సైతం ఈ స్థానంపై కన్నేసింది.ఆ పార్టీ తరపున బరిలో దిగిన అంజిరెడ్డి తరపున ఆ పార్టీ విస్తృత ప్రచారం చేపడుతోంది. వివిధ పార్టీల తరపున బరిలో నిలిచిన వారితో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం విస్తృత ప్రచారం నిర్వహించడం ఈ ఎన్నికను మరింత రసవత్తరంగా మారుస్తోంది.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ రమేష్‌రెడ్డి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్‌కు సవాల్ విసురుతోంది. ఈ స్థానంలో విజయం సాధించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు రాష్ట్రస్థాయిలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు కీలక నాయకులు అందరూ ఇక్కడే మకాం వేయడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. నాలుగు జిల్లాల పరిధిలో 45 నియోజకవర్గాలు 3.57లక్షల ఓటర్లు కలిగి ఉన్నారు. ఈ స్థానం ఇది వరకు కాంగ్రెస్‌దే కావడంతో మరోసారి విజయఢంకా మోగించాలని భావిస్తోంది. గతంలో ప్రతిపక్షంలో ఉండగా గెలిచిన ఈ స్థానంలో ఈ సారి అధికారంలో ఉండటం మరింత కలిసి వస్తుందని..ఎలాగైనా చేజిక్కించుకోవాలని ఆరాటపడుతోంది. పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు ఉండటం.. మిగిలిన వాటిలో నియోజకవర్గ ఇంఛార్జీలకు బాధ్యతలు అప్పగించడంతో వారంతా ఈ స్థానంలో విజయంపై దృష్టిసారించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అధికారంలో ఉన్నప్పటికీ ఓటమి చెందిన కాంగ్రెస్ మరోసారి అలాంటి పరాభవం ఎదురు కాకూడదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి సీతక్క ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తుండగా..ఆ పార్టీకి చెందిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి వంటి వారు జిల్లాకు వచ్చి ప్రచారం చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. జిల్లా, పట్టణ కేంద్రాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ పట్టభద్రులను ప్రసన్నం చేసుకోవడంతో పాటు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్నారు.

24న నిర్మల్‌కు సీఎం

ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో ప్రచారం మరింత ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రానికి రానున్నారు. జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. మరోపక్క బీజేపీ నుంచి బరిలో నిలిచిన అంజిరెడ్డి తరపున ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం నిర్మల్‌లో పర్యటించిన ఆయన ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో పట్టభద్రులతో సమావేశం కానున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికకు బీఆర్ఎస్ దూరంగా ఉండగా..కాంగ్రెస్, బీజేపీలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. మరోపక్క బీఎస్పీ నుంచి బరిలో దిగిన ప్రసన్నహరికృష్ణతో పాటు వివిధ పార్టీలు, స్వతంత్రులుగా పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కొందరు పట్టభద్రులతో సమావేశాలు నిర్వహిస్తుండగా..ఎక్కువ మంది అభ్యర్థులు సోషల్‌మీడియా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టభద్రులకు ఫోన్లు చేయిస్తూ తమ అభ్యర్థికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ నెల 27న పోలింగ్ ఉండటం..ప్రచారానికి తక్కువ సమయం ఉండటంతో అభ్యర్థులు మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



దస్తూరాబాద్ : విద్యార్థులు చట్టాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జితిన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి విద్యార్థినులకు ఫోక్సో, అటవీ, న్యాయ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఓ గోల్ ఏర్పాటు చేసుకొని ఆ గోల్ సాధించే వరకు కష్టపడి చదివి సాధించాలన్నారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. స్వేచ్ఛను అపహరించిన వారిపై పోలీస్‌స్టేషన్‌ను లేదా కోర్టును ఆశ్రయించాలని సూచించారు. చట్టం అందరికీ సమానమేనని తెలిపారు. అనంతరం కేజీబీవీ ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తిరుమల, ఎస్సై శంకర్, రేంజ్ ఆఫీసర్ గీతారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజమ్ సురేష్, ఖానాపూర్ న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, బాసెట్టి శివ, సురేష్, షబ్బీర్ పాషా, కమలాకర్, గోవర్ధన్, ఖదీర్, అశోక్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ వేగవంతంగా పూర్తి చేయాలి



జైపూర్: గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు ఆదేశించారు. శనివారం జైపూర్ గ్రామ పంచాయతీని అకస్మికంగా సందర్శించారు. ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఎల్‌ఆర్‌ఎస్ సర్వే తీరును పరిశీలించారు. పంచాయతీలో చాలా ఎల్‌ఆర్‌ఎస్ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నందున వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య పనులు నిరంతరంగా కొనసాగాలని, తడిపొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని, ఇంటి పన్ను వసూళ్లు నిరంతరం కొనసాగాలని తెలిపారు. మొబైల్ యాప్ ఇన్స్‌పెక్షన్‌లో భాగంగా ముదిగుంట గ్రామ పంచాయతీని సందర్శించి ఈ నెల 25లోపు ఇంటి పన్ను వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్ ద్వారా తయారైన కాంపోస్టు ఎరువు నర్సరీ మొక్కలకు వినియోగించాలని తెలిపారు.

మహిళలు, విద్యార్థులపై హింస, దాడులకు వ్యతిరేకంగా పోరాటం



నిర్మల్: దేశంలో మహిళలు, విద్యార్థినులపై పెట్రేగిపోతున్న హింస, లైంగిక వేధింపులు, అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ చట్టబద్ధమవుతోన్న సందర్భంలో విద్యార్థినులకు రక్షణ కల్పించాలన్నారు. ర్యాగింగ్ భూతాన్ని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. నిత్యం మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్‌జికార్, బిల్కిస్ బానో, హత్రాస్ ఘటనల దోషులను గుర్తించి తగు శిక్షలు వేయకపోవడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే అని విమర్శించారు. దేశంలో మతోన్మాద బీజేపీ, దాని మూల వేరు అయిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు మహిళలకు అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు రజిత, విజయ, సుమలత, వాణి, వనజ పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు దాతల సహకారం



జైపూర్ : వేలాల మల్లికార్జున స్వామి జాతర నిర్వహణకు తమ వంతుగా భక్తుల సౌకర్యార్థం పలువురు దాతల నుండి సహాయ సహకారం అందిందని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సహాయ సహకారం అందించిన దాతలను శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో డీఎల్‌పీఓ ధర్మారాణి, ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి శాలువాలతో సన్మానించారు. జాతర సందర్భంగా తాగు నీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన బోరుబావులకు సంబంధించి పేరల శ్రీనివాస్‌రావు, సదాశివరెడ్డి వేర్వేరుగా రూ.60 వేల చొప్పున 5 హెచ్‌పీ విద్యుత్ మోటార్లు సమకూర్చినట్లు తెలిపారు. గోదావరి నదిలో ఏర్పాటు చేసిన ఫిల్టర్ బోర్లకు అవసరమైన 500 మీటర్ల కేబుల్ వైరును తోట లక్ష్మణ్‌రావు సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాగె రాకేష్, గ్రామ పంచాయతి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బేల: ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డితో కలిసి శనివారం మండల కేంద్రంలో జరిగిన క్యాంపు సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు వివరించాలన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరారు. ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. ఇది మన సిట్టింగ్ స్థానమని, ఎట్టి పరిస్థితిలో కోల్పోకూడదని పేర్కొన్నారు. పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరో పని లేదని ఎద్దేవా చేశారు.

అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం



జైపూర్: కుందారం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల కోసం నిల్వ చేసిన వరి గడ్డి కాలిబూడిదైంది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన బోజనపు రమేష్ నిల్వ చేసి ఉంచుకున్న గడ్డివాము పూర్తి కాలిపోయింది. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు. ప్రమాదంలో రూ.40 వేల విలువగల వరి గడ్డి కాలిపోయినట్లు బాధితుడు రమేష్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గ్రామస్థుల ద్వారా సమాచారం అందుకున్న మంచిర్యాల అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు.

హామీలు విస్మరించిన కాంగ్రెస్ సర్కార్‌కు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-భైంసా



మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి, వేదికపై ఎంపీ గొడెం నగేష్, మహేశ్వర్‌రెడ్డి, రామారావ్‌పటేల్ తదితరులు

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాతున్నాయని, పనులు పేపర్‌కే పరిమితమవుతున్నాయన్నారు. రుణమాఫీ పేరిట గద్దెనెక్కిన సర్కార్ రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయకుండా అన్యాయం చేసిందన్నారు. అప్పటి, ఇప్పటి ప్రభుత్వాల హయాంలో గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ డబ్బులతో రాష్ట్ర మంత్రులు పెత్తనం చేస్తున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్‌కు అధికారమిచ్చినా పరిపాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. రాజ్యాంగం మేధావులను, ఉపాధ్యాయులను, పట్టభద్రులను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు శాసనమండలి ఏర్పాటు చేసి సరైన గౌరవం ఇచ్చిందన్నారు. ప్రశ్నించే గొంతుకకు ఓటు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చేయడం లేదని, ఇప్పటివరకు ఐదు డీఏలు అందలేదని, 370 జీవో ద్వారా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. 20వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయంటే ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఎన్నికల్లో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామారావ్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే భైంసా మున్సిపాలిటీని కచ్చితంగా కైవసం చేసుకుంటామని అన్నారు. బీజేఎల్పి నేత మహేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ గోడెం నగేష్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండి పడ్డారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక క్లాక్ టవర్ నిర్మాణానికి కృషి



నిర్మల్ రూరల్ : జిల్లా కేంద్రంలో నిలిచిన అబుల్ కలాం ఆజాద్ స్మారక క్లాక్ టవర్‌ను పూర్తి చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు భరోసా ఇచ్చారు. శనివారం కలాం గుణం ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిలిచిపోయిన స్మారక క్లాక్ టవర్ నిర్మాణ పనులను సాంకేతిక సమస్యలు ఇతరత్రా విషయాలను తెలుసుకొని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి మాట్లాడుతూ సమైక్యవాది, స్వాతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరిట కలాం గుణం ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమైనవని చెప్పారు. క్లాక్ టవర్ నిర్మాణ పనులను సమన్వయంతో పూర్తి చేసేలా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మతిన్, సబకలీం, అహెతేశ్యాం అలీ, సొసైటీ వ్యవస్థాపకుడు, జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ పాషా, మొహమ్మద్ బిన్ అలీ, శేఖ్ ఇంతియాజ్, శేఖ్ షాదుల్లా హుస్సేన్, మైనార్టీ నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు శేఖ్ సలీం, మహమ్మద్ అన్వర్ పాషా, మహమ్మద్ నయీం, రిజ్వాన్‌ఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన సాయుధ దళ సిబ్బంది వార్షిక మొబలైజేషన్ శిక్షణ

నవతెలంగాణ-నిర్మల్



జిల్లాలోని సాయుధ దళ పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజులుగా నడుస్తున్న వార్షిక మొబలైజేషన్ శిక్షణ శనివారం ముగిసింది. సాయుధ దళ ముఖ్య కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో డి - మొబలైజేషన్ పరేడ్‌కు ఎస్పీ డా.జి.జానకి షర్మిల హాజరయ్యారు. సాయి దళ గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాయుధ దళ సిబ్బందికి నెల రోజులుగా యుద్ధ తంత్ర మెళకువలు, మ్యాప్ రీడింగ్, డ్రిల్, శారీరక శిక్షణ, పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఉన్న నూతన ఆయుధ సామాగ్రి, బాంబ్ స్క్వాడ్ ఆయుధాల మీద నిష్ణాతులతో శిక్షణ ఇచ్చారు. ఫైరింగ్ శిక్షణను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొత్తగా ఉద్యోగం వచ్చినప్పుడు ఇచ్చే శిక్షణలో ఎక్కువగా నేర్చుకోవటం కష్టమని, ఇలా వార్షిక శిక్షణలో పాల్గొని సాయుధ దళ సిబ్బంది తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు, ప్రాక్టికల్ ఉద్యోగంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి రోజూ సిబ్బంది ఉదయం గంట పాటు శారీరక శిక్షణలో పాల్గొనాలని సూచించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి, ఏఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీన, ఇన్‌స్పెక్టర్‌లు నవీన్ కుమార్, సైదారావు, ప్రేమ్‌కుమార్, నైలు, గోపీనాథ్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, ఆర్ఐలు రామ్ నిరంజన్‌రావు, శేఖర్, రమేష్, ఆర్ఎస్ఐ వినోద్, రవినాయుడు, రాజశేఖర్, సాయికృష్ణ, ఎ.రవి పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు స్థానం కల్పించాలి

ఆదిలాబాద్‌టౌన్ : స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు స్థానం కల్పించాలని ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు నగేష్ అన్నారు. సంస్థ ఆవిర్భావ ఉత్సవాలను ఫిబ్రవరి 21 నుండి 27 వరకు వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్నారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ 2010లో కోల్‌కత్తాలో ఆవిర్భవించిన ఎన్‌పీఆర్డీ వికలాంగుల సమస్యలపై పని చేస్తోందన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆరిఫా బేగం, సహాయ కార్యదర్శి శత్రుఘున, కోశాధికారి అనసూయ, ఉపాధ్యక్షులు పొచ్చన్న, బుచ్చక్క, ఆశన్న పాల్గొన్నారు.



స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులను చేర్పించేలా కృషి చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేలా అన్ని పాఠశాలల యజమాన్యాలు కృషి చేయాలని డీఈఓ ప్రణీత అన్నారు. శనివారం ప్రపంచ సమాలోచన దినోత్సవాన్ని స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వమత ప్రార్థనాల్లో డీఈఓ పాల్గొన్నారు. ముందుగా స్కౌట్ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. అనంతరం బెడెన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులను చేర్పించేలా పాఠశాలల హెచ్ఎంలు కృషి చేయాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన యూనిట్లకు శిక్షణ శిబిరాలను త్వరలోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్కౌట్ ఉద్యమ వ్యవస్థాపకులు బెడెన్ దంపతుల జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఫిబ్రవరి 22న థింకింగ్ డే ను జరుపుకుంటామని తెలిపారు. కొత్తగా యూనిట్ల నమోదు చేపట్టిన ఉపాధ్యాయులకు త్వరలోనే శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించే ఈ ఉద్యమంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరాలని కోరారు. ఉపాధ్యక్షులు కాంచనపల్లి రత్నాకర్ మాట్లాడుతూ జిల్లాలో స్కౌట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని కోరారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల గురించి జిల్లా కార్యదర్శి ఎస్.స్వామి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవేందర్ పటాస్కర్, జిల్లా కమిషనర్ శాస్త్రి, ఆర్గనైజింగ్ కమిషనర్లు జక్కుల శ్రీనివాస్, తాయి, ట్రైనింగ్ కమిషనర్లు నాగిరెడ్డి, సిద్దేశ్వరి, సీనియర్ స్కౌటర్ నర్సింగరావు, మల్లెల కబీర్‌దాస్, గైడ్ కెప్టెన్లు ఆస్మా షహీన్, భాగ్యలక్ష్మి, పుష్పలత, లక్ష్మి, స్కౌట్ మాస్టర్లు శివ, దత్తు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సమావేశ స్థలం మార్పు

నిర్మల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 24న పట్టభద్రులతో నిర్వహించే సమావేశ స్థలం మార్చినట్లు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ హాల్‌లో మధ్యాహ్నం 12గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క హాజరు కానున్నారని తెలిపారు. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటి పన్ను కట్టలేదని ఇంటి గేట్ల జప్తు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఇంటి పన్ను సకాలంలో చెల్లించకపోతే ఆస్తుల జప్తు చేస్తామని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్‌లో ఇంటి పన్ను వసూలును చేపట్టారు. పన్ను కట్టని వారి ఇంటి గేట్లను జప్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి పన్ను కట్టకపోతే ఆస్తులను జప్తు చేస్తామని అన్నారు.



ఇంటి గెట్లను తీసుకెళుతున్న మున్సిపల్ సిబ్బంది

పదో తరగతి విద్యార్థులకు టిశాట్ ప్రసారం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం రెండు టీవీ ప్యానెల్‌లను ఏర్పాటు చేసి, ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 129 మంది పదో తరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రసారమైన కార్యక్రమాలను విద్యార్థులచే వీక్షింపజేశారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో విషయ నిపుణులచే టిశాట్ లైవ్ కార్యక్రమం ప్రసారం కాగా విద్యార్థులు తమ అనుమానాలను లైవ్ ప్రసారం ద్వారా నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు, ఆయా విషయ నిపుణులు వెన్నం అంజయ్య, తొంటి శంకర్, కుర్ర శేఖర్, కిషన్, ప్రసాద్, చందన, జాడి శ్రీనివాస్, ఫరాజ్, దీప్తి, లక్ష్మణ్‌రావు, రవి, శోభారాణి, విజయ్, షఫీ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-నిర్మల్

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఇతర అంశాలపై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్‌లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. 23 నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగంపై అవగాహన పెంపొందించడానికి ఆర్డీఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖపై కలెక్టర్ మట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై యాప్‌ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను అభినందించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్,

ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డీఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడీఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న, ధారవత్ ప్రవీణ్ నాయక్

నవతెలంగాణ-నార్నూర్

క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాథోడ్ హిరానాయక్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. చివరిలో గెలిచిన జట్టుకు దివ్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.51 వేలను మొదటి బహుమతిగా అందించడం జరుగుతుందనీ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలో రాణించాలని అన్నారు. పరీక్షలు దగ్గర వస్తున్న తరుణంలో రాయడానికి సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దేవ్‌రావ్ లోఖండే, బీజేపీ మండలాధ్యక్షుడు రాథోడ్ బిక్కు, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ షేక్ నషీర్, పీఏసీఎస్ డైరెక్టర్ జాదవ్ కైలాస్, దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు, యూత్ సభ్యులు, నాయకులు ఉన్నారు.

ఎలుగుబంటి దాడిలో ఒకరికి గాయాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



ఎలుగుబంటి దాడిలో ఒకరికి గాయాలైన సంఘటన మావల మండలంలోని వాఘాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొలాంగూడ చెందిన చాకటి దేవ్‌రావ్(65) ఎప్పటిలాగానే తన పంట చేనులో పనులు చేస్తున్న సమయంలోఎలుగుబంటి ఒకే సారీ దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. గ్రామస్తులు వెంటనే రిమ్స్‌కు తరలించారు. పంట చేనులో రైతులకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. అటవీ వన్యప్రాణులతో పాటు పందులు, ఎలుగుబంటి, మహిళలు కూడా చాలా భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. పనులు లేక చేన్లో పనిచేయడానికి పోతుంటే అడవి జంతువుల వల్ల భయం భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడ్డ బాధితున్ని కాంగ్రెస్ నాయకులు భూపెల్లి శ్రీధర్ పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-పెంబి

మండలంలోని రాయదారి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10వేల చొప్పున 3 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. అన్ని విధాలుగా అండుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం కోరుకంటి తండా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారిస్తానని తెలిపారు. అనంతరం నాగపూర్ గ్రామానికి చెందిన పెద్ద మైసమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాజుర సత్యం, సప్నిల్‌రెడ్డి, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలో ఊపందుకుంది. ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో వచ్చే ఈ ఎన్నికలు కాంగ్రెస్ నుంచి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, బీజేపీ పట్టభద్రుల స్థానానికి కొమురయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి అంజిరెడ్డి అభ్యర్థులను బరిలో దించింది. మండలంలో పట్టభద్రులు మొత్తం 342 మంది, ఉపాధ్యాయ ఓటర్లు కేవలం 32 ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు వారి యూనియన్ల పరంగా మద్దత్తునిస్తారు. కాని గ్రాడ్యుయేట్ల ఓట్లే పట్టభద్రుల గెలుపుకు కీలకం. వారి ఓట్ల కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం ఊపందుకుంది. బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు గత కొన్ని రోజులుగా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం ప్రచారంలో వెనుకబడినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. ఆ రెండు పార్టీల హైకమాండ్‌లు ఇటీవల జన్నారం, నిర్మల్ జిల్లాలో పార్టీ వర్గాలతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు.

ఓటర్ల కోసం ప్రలోభాలు..

మండల కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు మొబైల్ ఫోన్‌ల ద్వారా గాలం వేస్తున్నట్టు సమాచారం. తమ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతున్నారు. బీజేపీ పార్టీ నాయకులు మాత్రం తమ అభ్యర్థులకే పట్టం కట్టాలని అభ్యర్తిస్తున్నారు. మరో వైపు ఆయా పార్టీల నాయకులు ఓటుకు నోటు వేయాలని సైతం ప్రచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. బీజేపీ నాయకులు తమ అభ్యర్థులకే ఓటు వేయాలని స్టిక్కర్లను అంటిస్తున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నడు లేని విధంగా గుట్టు చప్పుడు కాకుండా ప్రచారం ఊపందుకుంది.

కమ్యూనికేషన్ స్కిల్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం తరపున 30 రోజుల నూతన సర్టిఫికెట్ కోర్సు కమ్యూనికేషన్ స్కిల్స్ అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. శనివారం కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రఘు గణపతి పాల్గొని, కోర్సును ప్రారంభించారు. ప్రస్తుత తరుణంలో ఆంగ్ల భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కోర్స్ ద్వారా ఉపాధి అవకాశాలు సంపాదించుకోవాలని సూచించారు. ఆంగ్లభాష కోర్స్ కోఆర్డినేటర్ అనిత మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు సంతోషిని, భువనేశ్వరి, గోపాల్, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైలు ఢీకొని ఏడు పశువులు మృతి

నవతెలంగాణ-తలమడుగు



రైలు ప్రమాదంలో మరణించిన పశువులు

ప్యాసింజర్ రైలు ఢీకొని ఏడు పశువులు మృతి చెందిన సంఘటన మండలంలోని కోసాయి తలమడుగు గ్రామాల మధ్యలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోసాయి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరిన ప్యాసింజర్ రైలు, తలమడుగు రైల్వేస్టేషన్‌కు కిలోమీటర్ దూరంలో ఏడు పశువులను ఢీకొట్టడంతో పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. రెండు ఆవుల కాళ్లు, నడుములు విరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. మహారాష్ట్ర చంద్రాపూర్ గ్రామానికి చెందిన పశువుల కాపారి కద్తార్ తన పశువుల మందని తోలుకుంటూ రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో పశువులు మృతి చెందాయి. మండల కేంద్రానికి చెందిన దాసరి సత్యనారాయణకు చెందిన రెండు ఆవులు, రైలు ఢీకొని మృతి చెందడంతో వాటి విలువ దాదాపు రూ.50వేల వరకు ఉంటుందని తెలిపారు. మిగతా ఆవుల విలువ దాదాపు రూ.లక్ష వరకు ఉంటుందని, కాపరి కద్తార్ తెలిపారు. మహారాష్ట్ర నుంచి సంచార జీవనం గడుపుతున్న పశువుల కాపరి తమ పశువులు, రైలు ప్రమాదంలో చనిపోవడంతో కంటతడి పెట్టారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఆవులను రైల్వే పట్టాల నుంచి పక్కకు తీశారు.

విద్యాసంస్థలకు సోమవారం సెలవు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 24న జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ, ఉత్తర్వులు జారీ చేసినట్టు శనివారం కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రాంలీలా మైదాన్‌లో ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కాగా ఈ సెలవును ఏప్రిల్ 12న రెండో శనివారం వర్కింగ్ డేగా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల యజమానులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

రేపటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఈ సోమవారం 24న రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించడం, ఎన్నికలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి, కలెక్టరేట్‌కు రాకూడదని కోరారు.

హీరాసుక జయంతిని విజయవంతం చేయాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పర్ధాన్ సమాజ్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో ఆదివారం నిర్వహించనున్న గోండి ధర్మగురు హీరాసుక జయంతిని జిల్లాలోని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని హీరాసుక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెస్రం శంకర్, గౌరవాధ్యక్షుడు ఉయిక సుదర్శన్‌లు పిలుపునిచ్చారు. శనివారం సభ ఏర్పాట్లను కుల పెద్దలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమస్త ఆదివాసీ పర్ధాన్ సమాజం మేధావులు, ఉద్యోగులు, యువకులు, కార్మికలు, కర్షకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, మన సమాజ ఆస్తిత్వ, ఐక్యత, సంస్కృతి, సాంప్రదాయాలను చాటాలన్నారు. సమాజంలోని సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా తమ వంతుగా మద్ధతను తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పూసం ఆనంద్‌రావ్, ఆత్రం అనుసూయ, గేడం భారతిబాయి, సెడ్మకి సుభాష్, వెట్టి దేవిదాస్, గేడం మాధవ్, మడావి దిగాంబర్, ఆర్క శేషరావ్, కుడ్మేత ప్రకాష్, విఠల్, గణేష్, వెట్టి మనోజ్, పెందూర్ భూమన్న, పెందూర్ దిలీప్, కినక సత్య పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నిర్మల్

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, భక్తుల సౌకర్యార్థం ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25, 26, 27తేదీలలో మూడు రోజులు భక్తుల రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. నిర్మల్ డిపో నుంచి వేములవాడకు 30 బస్సులను నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు అదనపు చార్జీతో నడపబడతాయని, మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం అనుమతించబడుతుందని తెలిపారు. వేములవాడకు పెద్దలకు రూ.270 పిల్లలకు రూ.140లు ఉంటుందని, అలాగే నిర్మల్ పరిసర ప్రాంతాలలో గల శైవ క్షేత్రాలైన కదిలి పాపహరేశ్వర్, బూరుగుపల్లి, కాల్వ పుణ్య క్షేత్రాలకు బస్సులు నడుపుతామని తెలిపారు. కదిలి పాపహరేశ్వర్‌కు పెద్దలకు రూ.50 పిల్లలకు రూ.30, బూర్గుపల్లికి పెద్దలకు రూ.50 పిల్లలకు రూ.30, కాల్వకు పెద్దలకు రూ.40 పిల్లలకు రూ.20 ఉంటుందని తెలిపారు. ఎదైనా గ్రామం నుంచి 50 మంది భక్తులు ఉంటే ఆ గ్రామానికే బస్సులు పంపుతామని వెల్లడించారు. గ్రామానికి బస్సులు అవసరం ఉన్న వారు 9959226003, 9492767879, ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలిపాలని సూచించారు. ఈ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని వెల్లడించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని సంస్థకు సహకరించాల్సిందిగా కోరారు.

వంటల పండుగా.. రుచి మంచిగా..

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని సుంకిడి గ్రామ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో వంటల పండగను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ వంటకాలను ప్రదర్శించారు. తయారు చేసిన వివిధ రకాల వంటకాలను కేవలం రూ.10కే విద్యార్థులు కొనుగోలు చేసి రుచి చూడటంతో పాటు బాగున్నాయంటూ మరో సారి కూడా పది రూపాయలు చెల్లిస్తూ, విద్యార్థుల కొనుగోలు చేసి తిన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసస్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు గజానంద్, రామ్ రెడ్డి, సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, సంజీవరెడ్డి, మహేందర్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో శనివారం మాత జగదంబాదేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, నాయకులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో శాఖాహార ర్యాలీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పిరమిడ్ స్పిర్చ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో మహాకరుణ మెగా శాఖాహార ర్యాలీని నిర్వహిస్తున్నట్టు సొసైటీ అధ్యక్షుడు తాటి సంతోష్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. శాఖాహారులుగా మారుదాం, మూగ జీవులను రక్షిద్దాం అనే నినాదంతో ఆదివారం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం నుంచి ర్యాలీ చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ప్రధాన కూడళ్ల మీదుగా ర్యాలీ తిరుగుతూ టీటీడీకి చేరుకుంటుందని తెలిపారు. అనంతరం అక్కడ సమావేశం ఉంటుందని తెలిపారు. జీవుల సంరక్షణ కొరకు ఈ మహా అద్భుత లోక కళ్యాణ కార్యంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి సుంక రమేష్, సునీత వెంకట్, చిట్ల పెంటాజీ, అంజి, ఎల్లయ్య, మహిపాల్ ఉన్నారు.

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కెరమెరి



కులవృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ రుణ సదుపాయం కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గణేష్ సూచించారు. మండల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ పథకానికి కులవృత్తులు చేసుకునే వారు అర్హులని తెలిపారు. కమ్మరులు, కార్పెంటర్లు, కుమ్మరులు, కంసలి వారు, శిల్పులు, మేస్త్రీ, చెప్పులు కుట్టు వారు, చాపలు బుట్టలు అల్లు వారు, మంగలి, రజకులు, టైలరింగ్ చేసే వారు దరఖాస్తులు చెయొచ్చని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, పాస్ ఫోటోతో ఆన్‌లైన్ కేంద్రాల్లో(సీఎస్‌సీ) దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఇందులో కెస్లాగూడ కార్యదర్శి హరీష్, కెరమెరి కరోబరి గడ్డల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ప్రమాదరహిత ప్రయాణానికి శిక్షణ వినియోగించుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. ఆర్టీసీ ఎండీ ఆదేశాలతో డిపో పరిధిలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న పవర్ శిక్షణ తరగతులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రమాద రహిత ప్రయాణానికి శిక్షణ ఉపయోగించుకోవాలన్నారు. ఆర్టీసీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అనంతరం శిక్షణలో భాగంగా సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి



ప్రమాదవసత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూరు మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన రైతు శంకర్ సొంత పనుల నిమిత్తం కాగజ్‌నగర్ వెళ్లి తిరుగి ఇంటికి వస్తున్నాడు. మండలంలోని ఆడేపెల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. వెంటనే స్థానికులు కాగజ్‌నగర్ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

నిరంతర విద్యుత్ కోసం ఏర్పాట్లు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న వేసవికాలంలో విద్యుత్ వినియోగదారుల అవసరాల నేపథ్యంలో నిరంతర విద్యుత్ అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆసిఫాబాద్ విద్యుత్ శాఖ ఈఈ శేషారావ్, డీఈ జీవరత్నం, ఏడీఈ ఫిరోజ్ ఖాన్ తెలిపారు. మండలంలోని గుండి రోడ్ వాసవి ఫంక్షన్ హాలు ప్రాంతంలో 100 కేవీ అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏఈ లక్ష్మీరాజంతో కలిసి చార్జి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో వేసవిలో ఇబ్బందులు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపు, విద్యుత్తు లైన్ల మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా విద్యుత్ సమస్యలుంటే 1912కు ఫోన్ చేయాలని తెలియజేసారు. ట్రాన్స్‌ఫార్మర్‌తో లో వోల్టేజ్ సమస్య తీరి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్ శంకరయ్య, కాంట్రాక్టర్ ప్రహ్లాద్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చేడువాయి, ఎల్లూరు గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ అల్బర్ట్ శనివారం పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేసి పనుల వద్ద కూలీలతో మాట్లాడారు. ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి వందరోజుల పనులు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల పాక, కంపోస్ట్ ఎరువులపై అవగాహన కల్పించారు. వేసవి కాలం నీటి కొరత రాకుండా మిషన్ భగీరథ నీటిని వాడుకోవాలన్నారు. నీటి కొరత రాకుండా గ్రామ స్థాయిలో సూక్ష్మ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ సందర్శించి 100శాతం జర్మినేషన్ వచ్చేలా కృషిచేయాలని, ప్రతి నర్సరీలో ప్రైమరీ బెడ్స్ పూర్తి స్థాయిలో ఉండాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ సతీష్, పంచాయతీ కార్యదర్శులు జయశ్రీ, చంద్రశేఖర్, చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మాధవ్, ప్రేమానందం పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ థింకింగ్ డే

నవతెలంగాణ-రెబ్బెన

బడెన్ పవెల్ పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి పాఠశాలలో వరల్డ్ థింకింగ్ డే జరుపుకున్నారు. దీనికి ఇన్‌చార్జి జీఎం మచ్చగిరి నరేందర్ హాజరై బడెన్ పావెల్ చిత్ర పటానికి పూలమాలవేసి స్కౌట్ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల లోపల చిన్ననాటి నుండే దేశభక్తి పెంపొందించడానికి క్రమశిక్షణ, మంచి నడవడి, శరీర ధారుఢ్యం పెంచడానికి మంచి భవిష్యత్తు పునర్నిర్మాణానికి స్కౌట్స్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు వేసిన గుడారాలను సందర్శించి అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం, స్కౌట్ మాస్టర్ భాస్కర్ ముఖ్య అతిథిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం కే.రాజమల్లు, ఇన్‌చార్జి కరస్పాండెంట్, సీనియర్ పీఓ ఎం.శ్రీనివాస, హెచ్‌ఎం ఎం.రవితేజ, సింగరేణి ట్రైనింగ్ కమిషనర్ కె.భాస్కర్, కరిష్మా కే నరేష్, సుమన్, స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ ముఖద్వార నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని బాలేశ్వర స్వామి ఆలయానికి ముఖద్వారం(ఆర్చి) నిర్మాణనికి పండితులు మధుకర్ శర్మ, నరేష్ శర్మ, శ్రీధర్ శర్మ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో దండ నాయకుల సురేష్ కుమార్, లలిత, సుబ్బ శంబుదాస్ అరుంధతి, వల్లపు అశోక్ శోభ పాల్గొన్నారు. ఇందులో దండనాయకుల సుధారాణి, సురేఖ, సునీత, పద్మ, తాటి పెల్లి రమేష్, సాయిని రాజశేఖర్ ఉన్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటి భీమన్న స్టేడియంలో ఉపాధ్యాయ, పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ కోరారు. ఆయన మాట్లాడుతూ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే



సమావేశంలో పీఓ, ఏపీఓలకు సూచనలు చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాలని, ప్రిసైడింగ్ అధికారి డైరీపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టెండర్ ఓట్ చాలెంజ్ ఓటులో ప్రతి కవర్‌పై అవగాహన పెంచుకోవాలని, అదనపు పోలింగ్ అధికారి, పోలింగ్ క్లర్కులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలని, ఉపయోగించిన బ్యాలెట్ పేపర్లు, ఉపయోగించని బ్యాలెట్ పేపర్ల వివరాలు నమోదు చేయాలని, బ్యాలెట్ పేపర్లు వరుస సంఖ్యలో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికలు పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయని, బ్యాలెట్ బాక్సులపై ఏజెంట్ల సమక్షంలో సీలువేయాలని, ప్రిసైడింగ్ అధికారి ప్రతి సమాచారాన్ని డైరీలో నమోదు చేయాలన్నారు. పోలింగ్ ముందు రోజు ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, కవర్లు, డైరీలను పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతుందని, మెటీరియల్ తీసుకున్న తర్వాత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించాలని, బ్యాలెట్ పేపర్‌లో వరుస సంఖ్య పరంగా చూసుకోవాలని, భద్రతా చర్యలతో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తర్వాత ఓటింగ్ కంపార్ట్‌మెంట్, ఏజెంట్ల కుర్చీ, సిబ్బంది కూర్చునేందుకు ఫర్నిచర్ వరుస క్రమంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియను ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత భద్రత సిబ్బంది మధ్య కరీంనగర్ రిసీవింగ్ సెంటర్‌లో అప్పగించాలన్నారు. తహసిల్దార్ సమన్వయం చేసుకొని పోలింగ్ కేంద్రంలో వసతుల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, తహసిల్దార్లు, పీఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవాలాల్ ఆదర్శాలను నేటి యువత కొనసాగించాలి

- దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్
- జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ రగడ



జయంతి ఉత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేటి యువత సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల ప్రకారం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ ఆవరణలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దురలవాట్లకు పాల్పడకూడదని సేవాలాల్ బోధించాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగలన్నారు. బంజారాలు ఎక్కువగా అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ మాట్లాడుతూ బంజారాలలో ఐక్యతలోపంతో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, నిర్మల్ కేంద్రాలలో బంజారా భవన్ నిర్మాణాలు పూర్తయిన ఆసిఫాబాద్‌లో పూర్తికాకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. అంతకు ముందు తీజ్ ఉత్సవాలతో పెద్ద ఎత్తున బంజారా మహిళలు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, భోగ్ బండార్ నిర్వహించారు. బంజారా మహిళలు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బంజారా నాయకులు, ప్రజలు హాజరయ్యారు.



సాంప్రదాయ నృత్యాలు చేస్తున్న లంబాడీ మహిళలు

జయంతి వేడుకల్లో ప్రోటోకాల్ రగడ

జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాల్లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. ప్రభుత్వ కార్యక్రమం కావడంతో చైర్మన్‌గా తనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాప్రతినిధికి గౌరవం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. సేవాలాల్ అందరికీ సంబంధించిన వాడని ఆ మహనీయుని జయంతిలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. అనంతరం వేడుకలను బహిష్కరించి వెళ్లిపోయారు. ఉత్సవ కమిటీ సభ్యులు నచ్చ చెప్పడానికి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. ఏది ఏమైనా సాఫీగా జరగాల్సిన జయంతి ఉత్సవాలు రసభాసగా పూర్తయ్యాయి.

నరేందర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్



కెరమెరి : సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్

నవతెలంగాణ-కెరమెరి

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు సమన్వయంతో పని చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావుతో కలిసి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నిరుద్యోగుల కోసం చేపట్టిన జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పేపర్ నమూనాలను పట్టభద్రులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండీ.మునీర్ అహ్మద్, మండల అధ్యక్షులు కుసుం రావ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్లు న్యానేశ్వర్, జలపతి, కోవ ఇందిర పాల్గొన్నారు.

రెబ్బెన : పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రత్నం ఆనంద్ రావు కోరారు. మండలంలోని నంబాల గ్రామంలో పట్టభద్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 55 వేల ఉద్యోగాలను వివిధ శాఖల్లో భర్తీ చేసిందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకి నెల ఒకటో తేదిన జీతాలు విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొవ్వూరి శ్రీనివాస్, ఆడె వేణు, జగన్, ప్రవీణ్, నగేష్, తిరుపతి, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. జీఎంగా నూతన బాధ్యతలు చేపట్టిన కొప్పుల వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి శాలువతో సత్కరించి సమస్యలపై వినతిపత్రం అందించారు. అనంతరం బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎం.నరేందర్, ఎస్ఓటూ జీఎం రాయమల్లు ఘనంగా శాలువతో సన్మానించారు. గోలేటి మెగా ఓసీసీ వీలైనంత తొందరగా ప్రారంభించేలా కృషి చేయాలని నాయకులు కోరారు. గోలేటి, మాదారం ట్రంప్ సీట్లలో మినరల్ వాటర్ సౌకర్యాన్ని సింగరేణి కార్మికులకు కల్పించాలని, గోలేటి ఏరియాలో మ్యాన్ పవర్ కొరత ఉన్నందని, ఎలక్ట్రిషన్ ఫిట్టర్ సిబ్బందిని వెంటనే నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.జగ్గయ్య, జూపాక రాజేష్, ఫిట్ కార్యదర్శులు మారం శ్రీనివాస్, గడ్డం రమేష్, నాయకులు రాజు, బి.గణేష్, రఘుపతి, సురేష్ పాల్గొన్నారు.



డైరెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అంగన్‌వాడీలతో పిల్లల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం సిర్పూర్ (యు) మండలం రాఘాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, నిత్యావసర సరుకులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం కలిగిన పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులను అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలు సమీప ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివరాలు నమోదు చేయించాలన్నారు. సమయానుసారంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళిక చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. వేసవికాలంలో మొక్కల రక్షణలో భాగంగా సమయానికి నీటిని అందించాలని, ప్రతి ఇంటికి మొక్కలు అందేలా అవసరమైన మేరకు సిద్ధం చేయాలని తెలిపారు. మొక్కల పరిరక్షణ చర్యలలో భాగంగా షెడ్ నెట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లింగాపూర్ మండలం గుమునూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడే నాయకున్ని గెలిపించాలి

- పీఆర్టీయూటీ జిల్లా అధ్యక్షుడు ఆడే ప్రకాష్



నవతెలంగాణ-కెరమెరి

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకున్ని ఎమ్మెల్సీగా గెలిపించాలని పీఆర్టీయూటీ జిల్లా అధ్యక్షుడు ఆడే ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కరించే నాయకుడు రఘోతం రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని తెలిపారు. అనంతరం జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్, కెరమెరి మండలాల పీఆర్టీయూటీ అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కెరమెరి మండల అధ్యక్షులుగా రాథోడ్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, జైనూర్ మండల అధ్యక్షులుగా ఆత్రం దత్తు, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, సిర్పూర్-యు అధ్యక్షులుగా భూమన్న, ప్రధాన కార్యదర్శిగా మోహన్, లింగాపూర్ అధ్యక్షులుగా ఆడే సోహన్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ యువరాజ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు భరత్ రావు, తులసీరామ్, నరేష్, అరుణ్ కుమార్, రమేష్, దత్తు, కృష్ణకాంత్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) చైర్‌పర్సన్ డాక్టర్ ఉమా భరద్వాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలను న్యాక్ మెంబర్ కోఆర్డినేటర్ డాక్టర్ సుజాతమ్మ, సభ్యుడు డాక్టర్ చంద్రకాంత్ డిగాన్కర్, గిరిజన శాఖ ఓఎస్‌డీ నీరజ్ సింహతో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పరిస్థితి అడిగి తెలుసుకుని వారి విషయ సామర్థ్య స్థాయి పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కళాశాలలు కృషి చేయాలన్నారు. కళాశాలలో అందుతున్న వసతులు విద్యార్థుల స్థాయిలను బట్టి కళాశాలలకు గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గిరిజన కళాశాలలో వసతులతో పాటు నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పీజీ కళాశాల ఏర్పాటు చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శారద మాట్లాడుతు గిరిజన విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. కళాశాలలో చదువుకున్న అనేకమంది విద్యార్థినులు పలు ఉద్యోగాలు పొందినట్లు వివరించారు. రానున్న రోజుల్లో విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్సీఓ అగస్టీన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కల్పన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పోతేపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు చౌదరి గోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

క్షయ వ్యాధిపై కార్మికులకు అవగాహన

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మికులకు క్షయ వ్యాధి (టీబీ)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి (టీబీ) నివారణ, నిర్మూలన వంద రోజుల ప్రచార కార్యక్రమం సంధర్భంగా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో దేవాపూర్ సున్నపురాయి గని టీజీఎండీసీ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ గనిలో కార్మికులకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాగం నవీన్ అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కార్మికులతోని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, క్షయ వ్యాధి లక్షణాలు, నివారణా చర్యలు గురించి క్షుణ్ణంగా చిత్ర రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు ఎన్పీ సహారే, కమలేశ్, మనోహర మాలెం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-తాండూర్



తాండూర్ కస్తూర్బా గురుకులంలో శనివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నాటికలు, నృత్యం రూపకాలను ప్రదర్శించారు. ప్రత్యేక అధికారి కవిత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థినిలు బాలులతో పోటీపడి ఫలితాల్లో పై చేయి సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య అన్నారు. శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఏర్పాటు చేసి వీడ్కోలు సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో ఏకైక మహిళ జూనియర్ కాలేజీ బెల్లంపల్లిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు లక్ష్యసాధనలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానం వంటి అలవాట్లు అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వరూప, లక్ష్మణ్ రావు, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాం'



నవతెలంగాణ-జన్నారం

ఎన్నో కష్టాలను ఎదుర్కొని పట్టుదలతో చదువుకొని ఉద్యో గాలు సాధించామని ఎస్ఐ రాజవర్ధన్ అన్నారు. 2023 బ్యాచ్‌కు చెందిన బాసర, కాళేశ్వరం జోన్ల పరిధిలో గల 55 మంది శిక్షణ ఎస్ఐలు 80 రోజుల శిక్షణలో భాగంగా గుడిపేట-13వ బెటాలియన్ కమాండెంట్ వెంక టరాములు ఆధ్వర్యంలో 55 మంది శిక్షణ ఎస్ఐలు ఒక్క రోజు పాటు జన్నారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఇందులో 18 మంది మహిళలు, 37 మంది పురుషులు ఉన్నారు. శిక్షణ ఎస్ఐలకు స్థానిక ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ ఎస్ఐ విధి విధా నాలతో పాటు రకరకాల సమస్యల పరిష్కారాల కోసం స్టేషన్లకు వచ్చిన వారితో ఎలా ఉండాలి అనే అంశాలను వివరించారు. పోలీసు ఉద్యోగం అంటేనే కత్తి మీద సాములాంటిదని, అలాంటి ఉద్యోగాన్ని ఎంచుకొని అన్ని పరీక్షల్లో చాకచక్యంగా నెగ్గి ఉద్యోగం సా ధించి శిక్షణ పొంది మరో పది రోజుల్లో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు. పోలీసులంటే ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు.

అందుబాటులో ఉన్నత విద్యా అవకాశాలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

అందుబాటులో అత్యుత్తమ విద్య అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాత్మా సంతోష్ తెలిపారు. ఎన్‌టీపీ నాలుగు-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ బీఏ, బీఎడ్‌లో ప్రవేశం కోసం నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025-26 విద్యా సంవత్సరం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ కోర్సు మన లక్షెట్టిపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉందని, అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 20వ తేది నుంచి మార్చ్ 16వ తేది లోపు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించియోగించు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా"మహాత్మా సంతోష్ కుమార్, కోర్సు సమన్వయ కర్త డా చంద్రశేఖర్ తెలిపారు.

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

మొక్కలు ఎండిపోకుండా నీరు పోసి కాపాడాలని ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ఆదేశించారు. శనివారం మండలంలోని పోన్కల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ నర్సరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. వేసవి తీవ్రత నేపథ్యంలో నర్సరీలోని మొక్కలకు నీరు పోసి కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రవీందర్, ఈఓ రాహుల్, నర్సరీ నిర్వహకులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ


నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దాత హాజీపూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ కారోబార్ కొడప కిరణ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు కావాల్సిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కెల్లు, షార్పనర్లు, రబ్బర్లను దాత కొడప కిరణ్, హెచ్ఎం రాథోడ్ రమేశ్‌తో కలిసి పంపిణీ చేశారు. స్వయంగా గిరిజనుడైనా తను గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు తన వంతుగా సాయం చేయాలనే ఉద్దేశంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రమేష్, ఉపాధ్యాయులు అంజాద్ పాషా పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-జన్నారం



ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలుకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను వంపిణీ చేసినట్టు తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని, సందర్శించారు. పోలింగ్‌కు కావలసిన సామాగ్రిని ఎంఈఓ విజయ్ కుమార్‌కు అందించారు. డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ రావు ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

నవతెలంగాణ-దండేపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతులకు రూ.500 బోనస్ ప్రకటించి నేటికి చెల్లించలేదని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆరోపించారు. రైతులు బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి శనివారం మండల కేంద్రంలో బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల మేర బోనస్ బకాయిలు



మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేస్తున్న పోలీసులు



మండల కేంద్రంలో రైతులతో కలిసి రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఉన్నాయని కేవలం ఐదు శాతం మందికి చెల్లించారని మిగతా 95 శాతం మంది రైతులకు బోనస్ చెల్లించలేదని విమర్శించారు. దొడ్డు రకం ధాన్యానికా సన్న రకానికా అని చెప్పకుండా రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనస్ డబ్బులు వెంటనే చెల్లించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల ఉసురు పోసుకున్న ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, కాసనగొట్టు లింగన్న, గొల్ల రాజమల్లు, పసర్తి అనిల్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, పాదం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి పేదల గుడిసెలు తొలగించడం సరికాదు

- సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి

నవతెలంగాణ-జన్నారం

మండలంలో గత 4 రోజుల క్రితం ఫారెస్ట్ శాఖ అధికారులు గడ్డం గూడెంలో పేదలకు చెందిన సుమారు 20 ఇండ్లకు పైగా దౌర్జన్యంగా కూల్చి వేయడం, పేదలను రోడ్డు పాలు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ, జన్నారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు దాసర్ల రాజన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం గుడాలో పేదలు కూలీ, నాలీ చేసుకుంటు 25,30 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకొని నావాసం ఉంటున్నారని తెలిపారు. వారిపై కనికరం లేని ఫారెస్ట్ శాఖ అధికారులు జేసీబీలు, ట్రాక్టర్లతో వచ్చి ఇండ్లను కూల్చి వేసి పేదలను తీవ్రపదజాలంతో తిట్టడం, కొట్టడం అవమాన పర్చడాన్ని చూస్తుంటే పేదలందరికి ఇండ్లు కట్టించే బాధ్యత మాదే అన్న బీజేపీ మోడీ ప్రభుత్వం, మరో ప్రక్క ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పేదలపై ఇంత జూలుం చెయ్యడం సిగ్గు చేటు



ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి

అన్నారు. అవమానం బరించలేని వ్యక్తి ఆత్మ హత్యకు ప్రయత్నించాడని చూస్తుంటే ఫారెస్ట్ శాఖ అధికారులు ఎంత దుర్మార్గంగా వ్యవరిస్తున్నరో అర్థం అవుతుందన్నారు. ఇండ్లు కూల్చి వేసిన ప్రాంతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధితుల తరుపున సీపీఐ(ఎం) అధ్వర్యంలో పోరాటం చెయ్యడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కనికరం అశోక్, దుంపల రంజిత్ కుమార్, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, దాసండ్ల రాజన్న, అంబటి లక్ష్మణ్, ఆత్రం రాజు, రాజవ్వ, మౌనిక, టేకం రమేష్ పాల్గొన్నారు.

సింగరేణి ఆస్పత్రి సమస్యలు పరిష్కరించాలి



ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్పెషలిస్టు డాక్టర్లను సిబ్బందిని నియమించాలని జేఏసీ నాయకులు కోరారు. శనివారం బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రికి వచ్చిన ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లుకు సింగరేణి జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు. బెల్లంపల్లి సింగరేణి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో అవసరమైన స్పెషలిస్టు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తెరిచి కార్మిక కుటుంబాలకు వైద్య సేవలు అందించాలనన్నారు. స్పందించిన ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు అధికారి సమస్యలను సింగరేణి సీఎండీ దృష్టికి తీసుకు వెళ్తామని సీఎంఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌తో చర్చించి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు జేఏసీ నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ టీ మణిరాం సింగ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ చాంద్ పాషా, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ ఏ మహేందర్, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, (టీయూసీఐ) రాష్ట్ర కన్వీనర్ గోగర్ల శంకర్, దుగుట రాజ్ కుమార్, బొల్లు మల్లయ్య పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూడాలి

- పటిష్ట బందోబస్తు చేపట్టాలి : డీసీపీ భాస్కర్

నవతెలంగాణ-జైపూర్

మహా శివరాత్రిని పురస్కరించుకుని వేలాల మల్లిఖార్జున స్వామి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం వేలాల గ్రామాన్ని సంధర్శించిన ఆయన గుట్టపై వెలసిన గట్టుమల్లన్న ఆలయ ప్రాంతంతో పాటు వేలాల శివారు గోదావరి నది స్నాన ఘట్టాలను పరిశీలించారు. ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతర ఏర్పాట్లు, వసతుల కల్పన తదితర విషయాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుట్టపైకి వచ్చే భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లు, గోదావరి నది తీరంలో తీసుకోవల్సిన జాగ్రత్తల పట్ల పలు సూచనలు చేశారు. రద్దీ ఏరియాలను గుర్తించి అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకాకుండా వాహణాల రాకపోకలను కట్టడి చేయాలని సూచించారు.



వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ భాస్కర్

వాహణాల రాకపోకలకు అనుగుణంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తిరిగి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు సహకరించాలని తెలిపారు. ఈ సంధర్భంగా గుట్ట వైపు ఏర్పాటు చేసిన రోడ్డుతో పాటు పార్కింగ్ ఏరియాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, భీమారం ఎస్ఐ శ్వేత పాల్గొన్నారు.

నేడే గురుకుల టీజీ సెట్

లక్షెట్టిపేట : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కోసం ఆదివారం గురుకుల టీజీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కాళేశ్వరం జోనల్ అధికారి హెచ్ అరుణ కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతి విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల బ్యాక్లాగ్ వేకేన్సీల ప్రవేశ పరీక్షకు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీలకు సంబంధించి, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు సిబ్బందిని నియమించామని, పగడ్బందీగా పరీక్ష నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పరీక్ష రాసే బాల బాలికలు హాల్ టికెట్‌తో పాటు నీలిరంగు లేదా నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నులను, పరీక్ష ప్యాడ్‌ను పరీక్ష కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షాహిద్ అలీ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీ చేయలేకపోయిందని, కాంగ్రెస్ గెలుపును అడ్డుకోడానికి పరోక్షంగా బీజేపీకి సహకరిస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

పోలింగ్ బూత్‌ను సందర్శించిన సీఐ



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్సలుద్దీన్ నెన్నెల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ను శనివారం పరిశీలించారు. అక్కడి వసతి సౌకర్యాలను భద్రత అంశాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం, క్రీడలు, పాఠ్యాంశాలు, పరీక్షల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు ఆందోళనలకు గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. సీఐ వెంట నన్నెల ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చేతిపంపుల మరమ్మతులు



నవతెలంగాణ-జన్నారం

మండలం పోన్కల్ మేజర్ గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చేతిపంపుల మరమ్మతులు చేయిస్తున్నామని గ్రామ పంచాయితీ ఈఓ రాహుల్ తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పాడైన బోరును శనివారం గ్రామపంచాయతీ కార్మికులతో బాగుచేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి ప్రారంభమైన దష్ట్యా గ్రామంలోని అన్ని వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-తాండూర్



ఇంటి పన్నులు చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తాండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దొండ దివాకర్ కోరారు. శనివారం పంచాయతీలోని కుమ్మరి వాడాలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలో పారిశుధ్య నాళాల పూడికతీత రోజువారి నిర్వహణ ఖర్చులకు గాను పంచాయితీ పన్నుల నుంచి నిధులను ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీ ప్రజలు ఇంటి పనులు, నల్ల బిల్లులను చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల పర్యటన

నవతెలంగాణ-జన్నారం



నో బ్యాగ్ డే సందర్భంగా మండలంలోని రేండ్లగూడ ప్రభుత్వ యూపీఎస్ పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని ఉపాధ్యాయులు వారిని గ్రామంలోని బట్టల తయారీ కేంద్రం, కర్రలను కట్ చేసే సామల్లను చూపించారు. గ్రామంలోని రామచంద్ర స్వామి గుడిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి కిషన్, ఉపాధ్యాయురాలు జి శ్రీలత, ఎం మంజుల, బి సరోజ, జి రోజా ఉన్నారు.

పాఠశాలను సందర్శించిన విద్యాశాఖాధికారి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని రణదీవేనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత శనివారం సందర్శించారు. పాఠశాలకు పుస్తక మిత్ర రూ.34 వేల విలువైన పుస్తకాలను గ్రంథాలయ నిమిత్తమై అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నగదు అందజేసిన పుస్తక మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు పఠనా శక్తి పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి మెచ్చుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మణ్, హరిబాబు, ప్రసాద్, ఆర్.మంజుల, శ్రీరామ్, సిసి రాజేశ్వర్ పాల్గొన్నారు.

యూరియా అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు యూరియను అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెనసురేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోజుల తరపడి ఎదురుచూడాల్సిన పరిస్థి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులే రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తున్న పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు కుమ్మక్కు అయ్యి యూరియా కొరతను సృష్టించి బ్లాక్‌లో ఎక్కువ రెట్లకు విక్రాయిస్తున్నారని ఆరోపించారు. యూరియాను బ్లాక్ చేయకుండా కొరత లేకుండా రైతులకు అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ డీఎంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆర్టీసీ కార్మికులను ఇబ్బందులతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆసిఫాబాద్ ఆర్టీసీ డీఎం విశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ దివాకర్ డిమాండ్ చేశారు. శనివారం డిపో వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తను చెప్పిన విధులు నిర్వహించకుంటే సస్పెండ్, రిమూవ్ చేస్తానని బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రౌండ్ బుకింగ్ పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సీట్‌లోటింను డ్రైవర్‌కు తెలియకుండానే అతనిపై బుక్ చేసి మళ్లీ ఎస్ఆర్ సీట్లు డ్రైవర్‌కు సంబంధం లేదని రాస్తున్నారని, ఇది ఆర్టీసీ విధివిధానాలకు చట్ట వ్యతిరేకమని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ డ్రైవర్ల సమస్యల పరిష్కరంతో పాటు డీఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, సురేష్, రాకేష్, దివాకర్ పాల్గొన్నారు.

ఖైరీగూడ ఓసీనీ సందర్శించిన పీపీ డైరెక్టర్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరీగూడ ఓసీని నూతనంబా ప్లానింగ్ అడ్ ప్రాజెక్ట్(పీపీ) డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు సందర్శించారు. ముందుగా బెల్లంపల్లి ఏరియాలోని జీఎం ఆఫీస్‌లో పని చేస్తున్న అధికారులతో మాట్లాడారు. ఇన్‌చార్జీ జీఎం నరేందర్‌తో కలిసి ఖైరిగూడ ఓసీని సందర్శించి పని చేస్తున్న అధికారులని పరిచయం చేసుకున్నారు. ఉత్పత్తి , ఉత్పాదకత గురించి తెలుసుకున్నారు. అలాగే రాబోయే వర్షాకాలంలో ఉత్పత్తి, ఉత్పాదకతలో కొరత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రతలపై చర్చించారు. అనంతరం వెస్ట్ వ్యూ పాయింట్ నుండి పని స్థలాలు వీక్షించారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, సివిల్ (ఎస్ఈ) బాషా, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థపై విద్యార్థులకు ఉపన్యాసం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఇందులో భాగంగా అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్, టీజీటీడబ్ల్యూఆర్డీసి బోథ్ (రిసోర్స్ పర్సన్) ముంతాజ్ బేగం పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ అనే అంశం, ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. భారతదేశం ఎగుమతులు, దిగుమతులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం గురించి వివరించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రఘుగణపతి, అర్థ శాస్త్ర అధ్యాపకులు కోటయ్య, స్వప్న, అఫ్రోజ్ ఖాన్, భోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-వాంకిడి

ఈ నెల 26న నిర్వహించే మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తిచేసినట్టు శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ గాదె ప్రవీణ్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పురాతన ఆలయం కావడం, వరంగల్‌లోని వేయ్యి స్తంభాల గుడి ఆకారాన్ని పోలి ఉంటుంది. ఈ జాతరకు ప్రత్యేకంగా మహారాష్ట్రలోని చంద్రాపూర్, బల్లార్షా, రాజూరా, వరూర్, వీరూర్, లకడ్‌కోట్‌తో పాటు కెరమెరి, జైనూర్, ఆసిఫాబాద్ తదితర గ్రామాల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు.

బీజేపీ నాయకుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండల కేంద్రంతో పాటు న్యూవెల్మల్, బొప్పారం, కూచన్ పల్లి గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇందులో మండలాధ్యక్షులు మార గంగారెడ్డి, సరిగెల గంగన్న, రాచకొండ సాగర్, నరేష్, నర్సారెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

పెంబి : మండలంలోని రాయదారి గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో సర్వం కోల్పోయిన కుటుంబాలకు గ్రామస్తులు ఆర్ఐ శత్రుఘున్ చేతులమీదుగా రూ.లక్ష యాభై వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఫర్టిలైజర్ ఓనర్ చవాన్ ధన్‌రాజ్ రెండు కుటుంబాలకు రూ.15వేలు, ఉప సర్పంచ్ మహేష్ రాజేష్ క్వింటల్ బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంబాజీ గణేష్, గంగారం, దశయ నాయక్, మోహన్, రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో విచారణ పూర్తి చేయాలి

- ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న పోలీసులు, మాట్లాడుతున్న ఎస్పీ(ఇన్‌సెట్‌లో)

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్ పోలీసులకు ఆదేశించారు. శనివారం నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులను స్టేషన్ల వారీగా తెలుసుకుంటున్నారు. ఎస్‌హెచ్‌ఓలు నెలరోజుల్లో స్టేషన్‌లోనమోదైన కేసులను ఎస్పీకి వివరించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణ, అక్రమ పశువుల రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.ప్రభాకర రావు, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత



తాంసి : పట్టుకున్న ఇసుక లారీలతో డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐ సాయినాథ్, పోలీసులు

నవతెలంగాణ-తాంసి

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పోలీసులు పట్టుకున్నారు. శనివారం భీంపూర్ మండలంలోని గొల్లాఘాట్, తాంసి(కే) గ్రామ శివారులో పెన్‌గంగా నది వద్ద ఇసుక అక్రమ రవాణ జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు జైనథ్ సీఐ డి.సాయినాథ్ ఆధ్వర్యంలో భీంపూర్ ఎస్సై కలీం, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రెండు ఇసుక లారీలు అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డాయి. వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా డీఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అనుమతి లేకుండా పెనుగంగ నుండి అక్రమంగా మహారాష్ట్రకు ఇసుక తరలిస్తూ రెండు లారీలు పట్టుబడ్డాయన్నారు. మహారాష్ట్ర, పూసద్‌కి చెందిన మోసిన్ ఖాన్, సయ్యద్ అత్తర్ అలీ, ఉమర్ ఫారూఖ్, విఠల్ కాడ్సే, తాంసి(కే)కు చెందిన ముక్రా భూమన్న, సంతోష్, భక్కి ప్రవీణ్‌ల పైన ఇసుక దొంగతనం కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణ జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇసుక లారీలను పట్టుకున్న జైనథ్ సీఐ డి.సాయినాథ్, సిబ్బందిని అభినందించారు.

ఇసుక నిల్వల సీజ్

జైనథ్ : మండలంలోని పెండలవాడ గ్రామ శివారం బోరజ్ మండల ఆర్ఐ విలాస్ ఆకస్మాత్తుగా తనిఖీలు చేశారు. పెనుగంగా నది పరివాహ ప్రాంతాలలో అక్రమంగా నిల్వచేసిన ఇసుకను గుర్తించి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 24న వేలం వేస్తామని తెలిపారు.

బేల : మండలంలోని కాంగార్‌పూర్ గ్రామ శివారులో పెన్ గంగా నది నుండి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను శనివారం ఎస్సై దివ్య భారతి పట్టుకున్నారు. వాటిని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై జీవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకోసం నేడు ప్రవేశ పరీక్ష

- 10 కేంద్రాలు, 4198 మంది విద్యార్థులు
- ఏర్పాట్లు పరిశీలించిన డీసీఓ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీఓ లలిత

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతితో పాటు 6, 7, 8, 9 తరగతుల్లోని బ్యాక్ ఖాళీల భర్తీ కోసం నేడు ప్రవేశ పరీక్ష(టీజీసెట్) నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు పరీక్ష జరగనుంది. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. ప్రవేశ పరీక్షకు 4,198 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరి కోసం10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి వసతులను కల్పించారు.

గంట ముందె కేంద్రాలకు చేరుకోవాలి

కాగా పరీక్ష కేంద్రాలను డీసీఓ ఎ.లలిత శనివారం పరిశీలించి నెంబర్లను వేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డును తమ వెంట తీసుకురాలని డీసీఓ లలిత సూచించారు. ఆధార్ కార్డులో పేర్లు తప్పులుంటే బొనఫైడ్ తీసుకురావాలని పేర్కొన్నారు. పరీక్షకేంద్రానికి గంట ముందే చేరుకోవాలని పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేల ఏర్పాట్లు చేశామన్నారు. అధికారులను కూడా నియమించడం జరిగిందని వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ప్యాడ్‌తో పాటు బ్లూ, బ్లాక్ పెన్లు, హాల్టికెట్, ఆధార్ కార్డ్, బోనఫైడ్ తప్పని సరిగా తీసుకురావాలన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



ఖానాపూర్ : కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

నవతెలంగాణ- ఖానాపూర్

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశమై, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కుభీర్ : 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు జావీద్‌ఖాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సతీష్‌తో పాటు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేసేలా కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లవకుశ్, జావీద్‌ఖాన్, సతీష్, కార్యకర్తలు ఉన్నారు.

తలమడుగు : కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సుంకిడి గ్రామంలో పట్టభద్రులను కలిసిన నరేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బొల్లారం బాబన్న, గెల్లా వెంకట్ యాదవ్, నడిపి లింగన్న, బాబా, ప్రేమ్‌సాగర్ రెడ్డి, రాజమల్లు, నర్సింగ్, ఆశన్న ఉన్నారు.

నేరడిగొండ : మండలంలోని ఆడే గజేందర్ క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్, యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్‌చార్జి ఓరగంటి మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సంధ్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశనిర్దేశం చేశారు. మహిపాల్‌రెడ్డి ప్రతి ఒక ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలని అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నీలాయిపేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఓటర్ల దగ్గరకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాద సుదర్శన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కుంట వేణుగోపాల్, మాజీ వైస్ ఎంపీపీ విలాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నేరడిగొండ: ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న గజేందర్

నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి



నవతెలంగాణ-నార్నూర్

నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఎంపీడీఓ జవహర్ లాల్ నిర్వాహకులకు సూచించారు. శనివారం మండలంలోని తాడిహత్నూర్, మరపగూడ నర్సరీనీ సందర్శించారు. ఎండాకాలం వస్తున్న తరుణంలో మొక్కలకు క్రమం తప్పకుండా నీరుపోసి రక్షించాలని, మొక్కలు రాని చోట వేరే మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి మొక్కలు పంపిణీ చేసేల ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధం చేయాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా మొక్కలను పెంచాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట టీఏ సాదిక్ అలీ, ఫీల్డ్ అసిస్టెంట్ మోతీరాం, కారోబారి దినేష్ ఉన్నారు.

పిల్లలను రోజూ పాఠశాలకు పంపాలి



నవతెలంగాణ-సారంగాపూర్

పోషకులతో పిల్లలను రోజు పాఠశాలకు పంపాలని డీఈఓ రామారావు అన్నారు. శనివారం మండలంలోని బీరవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోషకులు సమావేశానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. ఉదయం, రాత్రి వేళల్లో బాగా చదివితేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయ సిబ్బంది, పోషకులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని ఎంపీడీఓ జవహర్ లాల్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన 25 వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రతి సంవత్సరం లాగే పదోతరగతి, ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాలకు జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులు వేషధారణలో చేసిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ వంశీ, కార్యదర్శి మోతీరాం, పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకుల నియామకం



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు భవాని, డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు చేతుల మీదగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని నూతన జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఆయా మండలాలకు అధ్యక్షురాళ్లకు నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలుగా తన్నే లక్ష్మి, కడెం మండలం మాదాసు సురేఖ, సోన్ మండలం రేఖా, నిర్మల్ పట్టణం వాసవి, కుభీర్ మండలం నికిత రాథోడ్, కుంటాల మండలం గంగామణిలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కష్టపడి పని చేయాలని వారికి సూచించారు.

ఛాంపియన్‌షిప్ పోటీల్లో సైన్స్ విద్యార్థుల సత్తా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర యువ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో పోటీలు జరుగగా జిల్లా విద్యార్థులు పాల్గొని, మెడల్స్ సాధించారు. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ సంగీత శనివారం విద్యార్థులను అభినందించారు. అరుణ, హేమర్ త్రో విభాగంలో సిల్వర్ మెడల్, డిస్కస్ త్రో విభాగంలో బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నట్లు తెలిపారు. అలాగే అనిల్ ట్రిపుల్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకున్నారని, స్వాతి హేమర్ త్రో విభాగంలో బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నట్లు తెలిపారు. అలాగే. వంశీ త్రో విభాగంలో సిల్వర్ మెడల్ బహుమతులను గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ్ కుమార్, రడాపు సంతోష్ కుమార్, అష్రఫ్ అలీ, విద్యార్థులు ఉన్నారు.